క్లుప్తంగా

దళితబంధు సాధన సమితి కమిటీ ఏర్పాటు



కాటారం: మండల కేంద్రంలోని ఎల్‌జీ గార్డెన్స్‌లో శుక్రవారం దళితబంధు సాధన సమితి కమిటీని ఏర్పాటు చేశారు. కాటారం, మహాముత్తారం, మహదేవపూర్, మల్హర్, పలిమెల మండలాల పరిధి గౌరవ అధ్యక్షుడిగా రామిళ్ల కిరణ్, ఉపాధ్యక్షులుగా వేంనూరి జక్కన్న, మధు, ప్రధాన కార్యదర్శిగా నాగుల్ల సంపత్, గౌరవసలహాదారుడిగా పంతకాని సద్వలి, మహిళా అధ్యక్షురాలిగా మమత, అధికార ప్రతినిధిగా జక్కు శ్రావణ్ ఎన్నికయ్యారు. ఐదు మండలాల మండల అధ్యక్షులను సైతం ఎన్నుకున్నట్లు సాధన సమితి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దళితుల అభివృద్ధి కోసం గత ప్రభుత్వం జిల్లా అధికారుల అకౌంట్లలో వేసిన డబ్బులని దళితులకే దక్కాలని పోరాడుతున్నట్లు పేర్కొన్నారు. ఏ ప్రభుత్వాలు వచ్చిన మోసపోయేది దళిత జాతే అని దళితబంధు సాధనకు ఉద్యమమే శరణ్యమని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు.

సీతమ్మ సేవలు అభినందనీయం



వెంకటాపురం(ఎం): మండల పరిషత్ కార్యాలయంలో 22 ఏళ్లుగా అటెండర్‌గా పనిచేసి పదవి విరమణ పొందుతున్న అటెండర్ సీతమ్మ సేవలు మరువలేనివని ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, అడిషనల్ డీఆర్‌డీఓ బాలకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పదవి విరమణ పొందుతున్న సీతమ్మను అధికారులు, ప్రజాప్రతినిధులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, స్థానిక ఎంపీటీసీ జంగిలి శ్రీలత రవి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత



ములుగు రూరల్: జిల్లా కేంద్రానికి చెందిన బల్గూరి స్వరూప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ప్రవీణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్‌కుమార్ శుక్రవారం పరామర్శించారు. పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు 50 కేజీల బియ్యం అందజేశారు. వారి వెంట జక్కుల రేవంత్, బోడ రఘు, కోగిల రాంబాబు, జంపయ్య తదితరులు ఉన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్



నర్సంపేట : కార్యకర్తలకు బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్థానిక మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. చెన్నారావుపేట మండలంలోని బోడమాణిక్యతండాకు చెందిన బోడ సురేశ్ ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందగా బాధిత కుటుంబానికి మంజూరైన రూ.2 లక్షల పార్టీ సాధారణ సభ్యత్వ బీమా ప్రొసీడింగ్ పత్రాన్నిపట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, బండి రమేశ్, నామాల సత్యనారాయణ, గోనె యువరాజు, తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం(ఎం): దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్



పప్కాపురంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న జెడ్పీ సీఈఓ ప్రసూనరాణి



ఏటూరునాగారం: అవగాహన కల్పిస్తున్న అధికారులు



'గ్యారంటీ'లకు దరఖాస్తు చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ శ్రీజ

ఏటూరునాగారం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరుగ్యారంటీ పథకాల కోసం ప్రజాపాలన కార్యక్రమం చేపట్టిందని, ఈ కార్యక్రమానికి గిరిజనులు హాజరై దరఖాస్తులు చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు) శ్రీజ అన్నారు. శుక్రవారం మండలంలోని చింతలమోరి గొత్తికోయగూడేన్ని శ్రీజ సందర్శించి అక్కడున్న గిరిజనులకు అభయహస్తం ఆరు గ్యారెంటీల ఫారంను ఎలా నింపాలో చేయాలని అవగాహన కల్పించారు. వారి వద్ద ఉన్న ఆధారాలను పరిశీలించి వెంటనే దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అనంతరం జ్వరంతో మంచంపై పడుకొని ఉన్న గిరిజన మహిళలను అడిషనల్ కలెక్టర్ పరిశీలించి వెంటనే 108కు సమాచారం ఇచ్చి వెంటనే ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించేలా ఏర్పాటు చేశారు. ఆమెకు మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యాధికారులను ఆమె ఆదేశించారు. ఆమె వెంట డీడబ్ల్యూఓ ప్రేమలత, తదితరులు ఉన్నారు.

వెంకటాపురం(కె): ప్రజాపాలన గ్రామసభలు నిర్వహణ తేదీలతో సంబంధం లేకుండా మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తు పత్రాలను ప్రజలకు అధికారులు ముందుగానే ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ (స్థానిక సంస్థలు) అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఉప్పేడు వీరాపురంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామ సభను ఆమె సందర్శించి మాట్లాడారు. దరఖాస్తులు మీకు ఎప్పుడు ఇచ్చారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొంత మంది వద్ద ప్రజాపాలన దరఖాస్తులు జిరాక్స్ కాపీలు కనిపించడంతో ఈ పత్రాలు ఎక్కడ తీసుకున్నారని, జిరాక్స్ కాపీలకు డబ్బులు ఎంత తీసుకుంటున్నారు అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని మీసేవా కేంద్రాను పరిశీలించారు. మీసేవా కేంద్రాలలో రేషన్ కార్డు, ఆధార్ కార్డు ప్రింటింగ్ చేసి ఇవ్వటానికి ఎంత డబ్బులు తీసుకుంటున్నారు అనే వివరాలను తెలుసుకోవటంతో పాటు ధరల పట్టికను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉప్పేడు వీరాపురం గ్రామసభలో జనరల్ కౌంటర్ ఏర్పాటు చేయక పోవటం, రికార్డుల నిర్వహణ సక్రమంగా లేక పోవటంపై తహసీల్దార్ సమ్మయ్యపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అడ్డూరి బాబు, ఎంపీఓ హనుమంతరావు, ఎస్సై అశోక్, తదితరులు ఉన్నారు.

ప్రజల అనుమానాలను నివృత్తి చేయాలి

ఆరుగ్యారంటీ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి వస్తున్న ప్రజల అనుమానాలను అధికారులు, సిబ్బంది నివృత్తి చేయాలని జెడ్పీ సీఈఓ ప్రసూనరాణి అన్నారు. శుక్రవారం మండలంలోని పప్కాపురం ప్రజాపాలన కార్యక్రమాన్ని హాజరై దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పోలీసుశాఖ, వైద్య సిబ్బంది ప్రతి ప్రజాపాలన కార్యక్రమం వద్ద ఉంటారన్నారు. ఎవరికి ఎలాంటి సమస్యలు వచ్చిన ఆ సెంటర్ ఇన్‌చార్జ్‌లు బాధ్యత తీసుకోవాలన్నారు. కౌంటర్లను విడివిడిగా ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించి రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలన్నారు. అలాగే చిన్నబోయినపల్లి వద్ద వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ వచ్చిన ప్రజలకు వైద్య సేవలను అందజేశారు. అలాగే చిన్నబోయినపల్లిలో 367, కోయగూడ ఎల్లాపురం 390, 257 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సృజన్, ఎంపీడీఓ కుమార్, ఆర్ఐ శ్రీనివాస్, ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్, ఏఓ వేణుగోపాల్, సర్పంచ్‌లు రేణుక, రమాదేవి, పంచాయతీ కార్యదర్శులు మంజుల, అనిల్, సతీష్, లక్ష్మీనారాయణ, జూనియర్ అసిస్టెంట్ శంకర్, అంగన్‌వాడీ టీచర్లు, విద్య, జీసీసీ, వైద్య, ఐకేపీ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



వెంకటాపురం(కె): తహసీల్దార్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అదనపు కలెక్టర్ శ్రీజ

సభలను సద్వినియోగం చేసుకోవాలి

గోవిందరావుపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజాపాలన సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణు గోపాల్ అన్నారు. శుక్రవారం మండలంలోని కోటగడ్డలో ప్రజాపాలన సభను ఆయన పరిశీలించి మాట్లాడారు. కుటుంబంలో ఒక్కరూ దరఖాస్తు చేస్తే సరిపోతుందని అన్నారు. దరఖాస్తుదారులకు అధికారులు దరఖాస్తు స్వీకరించిన వెంటనే రసీదు అందించాలని సూచించారు. సభలో ఎంపీడీఓ ప్రవీణ్ దరఖాస్తులను స్వీకరించారు. ప్రజాపాలన సభల వద్ద ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా సీఐ శంకర్ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై షేక్ మస్తాన్, సర్పంచ్ లక్ష్మీజోగునాయక్, ఎంపీటీసీ శ్రీనివాస్, ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

రెండవరోజు 1176 దరఖాస్తులు

వెంకటాపురం(ఎం): మండలంలోని నాలుగు గ్రామాలలో ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని రెండవ రోజు చేపట్టగా 1176 దరఖాస్తులు వచ్చినట్లు మండల స్పెషల్ ఆఫీసర్ పిల్లి శ్రీపతి తెలిపారు. నారాయణగిరిపల్లెలో 249, జవహర్‌నగర్‌లో 206, కేశవపురంలో 481, ఇంచెంచెర్వుపల్లిలో 240 దరఖాస్తులు వచ్చినట్లు వెల్లడించారు. జవహర్‌నగర్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ హాజరై అధికారులకు పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, సర్పంచ్‌లు మాడ ప్రకాష్, శనిగరపు రమ తదితరులు పాల్గొన్నారు.

వాజేడులో..

వాజేడు: మండల పరిధిలోని కృష్ణాపురం, చింతూరు, ఏడ్జర్లపల్లి గ్రామ పంచాయతీల్లో శుక్రవారం ఈ ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను తీసుకున్నారు. పూసూరులో మండల ఏడ్జర్లపల్లిలో తహసీల్దార్ శ్రీనివాస్, చింతూరులో ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు, కృష్ణాపురంలో ఎంపీడీఓ విజయ ఆధ్వర్యంలో టీములు ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తులను స్వీకరించారు.



చిన్నబోయినపల్లిలో దరఖాస్తులు ఇస్తున్న ప్రజలు



వాజేడు: దరఖాస్తులు ఇస్తున్న అర్జీదారులు



కోటగడ్డలో సభను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్

దరఖాస్తు పత్రాల పంపిణీ



దరఖాస్తు పత్రాలు అందజేస్తున్న సర్పంచ్

ఏటూరునాగారం: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాలను పొందేందుకు దరఖాస్తు పత్రాలను ఇంటింటికీ పంపిణీ చేసే కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ ఈసం రామ్మూర్తి శుక్రవారం ప్రారంభించారు. మండల కేంద్రంలో 14,562 మంది జనాభా ఉండడంతో వారికి అందించేలా 16 వార్డులలో సిబ్బంది ద్వారా ఇస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఎవరూ కూడా ఎలాంటి డబ్బులు ఇవ్వరాదని, జిరాక్స్ సెంటర్లలో కొనుగోలు చేయవద్దన్నారు. కేవలం ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్‌లను జత చేసి ఆ ఫారంను పూర్తి చేసి ఈనెల 2వన నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంలో అందజేయాలని సర్పంచ్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి, సిబ్బంది వెంకన్న, లక్ష్మీనారాయణ, అనిల్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



డ్రెస్‌కోడ్ అందజేస్తున్న ఎండీ.శాఖాన్

చిట్యాల: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఎస్సై ఎండీ శాఖన్ అన్నారు. మండల కేంద్రంలో ఏబీవీపీ మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రీడోత్సవాలు నిర్వహించేందుకు ముందస్తుగా క్రీడాకారులకు ఎస్సై చేతుల మీదుగా శుక్రవారం డ్రెస్ కోడ్ (టీ షర్ట్) అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు చక్కగా తమ ప్రతిభను కనబరచాలని అన్నారు. క్రీడల మూలంగా శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు. క్రీడకారులకు పోలీస్ శాఖ నుంచి పూర్తి సహకారం ఉంటుందన్నారు. మంత్రి హర్షవర్ధన్ ప్రాంతా కార్యసమితి సభ్యులు వెల్పుల రాజ్‌కుమార్, పీఈటీలు సమ్మయ్య, ఉమ, రాకేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

1 నుంచి అక్షింతల పంపిణీ

ఆత్మకూరు : శ్రీరామ జన్మభూమి పూజిత అక్షింతలను జనవరి 1 నుంచి 15 వరకు పంపిణీ చేయనున్నట్లు విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందాల చందర్‌బాబు తెలి పారు. మండలంలోని ప్రతి కుటుంబానికి అందజేస్తామని అన్నారు. జనవరి 22వ తేదీన శ్రీరామజన్మభూమిలో నిర్మించిన మందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠాపన జరుగుతుందని అన్నారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ



పూజ చేస్తున్న రవీందర్‌రెడ్డి-సుమలత దంపతులు



పడి ముట్టిస్తున్న గురుస్వామి స్కైలాబ్

భూపాలపల్లి రూరల్: జిల్లా కేంద్రంలోని చత్రురూప అయ్యప్ప ఆలయంలో శ్రీసాయి ట్రేడర్స్ యజమాని మామిడాల రవీందర్-సుమలత ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ వైభవపేతంగా నిర్వహించారు. ఆలయ పూజారి కృష్ణమాచార్యులు అయ్యప్ప స్వామికి అభిషేకం నిర్వహించి పూజలు చేశారు. రవీందర్-సుమలత దంపతులు పడిని వెలిగించారు. కళాకారులు ఆలపించిన భక్తి పాటలకు భక్తులు, అయ్యప్పాస్వాములు భక్తితో పరవశించిపోయారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదాన (భిక్ష) ఏర్పాటు చేశారు. ఈ పూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు లట్టరాజబాబు, జనరల్‌సెక్రటరీ శివారెడ్డి, ట్రెజరర్ కొరెకుమార్, గురు స్వాములు బండారి రమేష్ (సురభి), భాగవతం వీరస్వామి లక్ష్మీనారాయణ, బండం పద్మారెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన బొల్లపల్లి స్కైలాబ్ గురుస్వామి ఇంట్లో శుక్రవారం నారికేళి అయ్యప్ప మహా పడిపూజను గురుస్వామి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పడిని అలంకరించి గణపతి, లక్ష్మీదేవి, అయ్యప్పస్వామి పటాలకు అలంకరించి అష్టోత్తరాలు, శరణుఘోషతో వేద మంత్రాల మధ్య అయ్యప్పకు అభిషేకం నిర్వహించారు. అయ్యప్ప మాలధారులు శరణుఘోషతో భజన చేశారు. అనంతరం అయ్యప్ప భక్తులకు మహా అన్నదాన చేపట్టారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు సామల భిక్షపతి, జిన్నా ప్రతాప్ సేనారెడ్డి, సామల రవీందర్, నామని శివ, సదానందం, కిషన్, శ్రీధర్, చంద్రమౌళి, శ్రీనివాస్‌రెడ్డి, కిరణ్, ప్రశాంత్, సుమన్, వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

చదువులో రాణిస్తేనే బంగారు భవిష్యత్



ప్రతిభ చాటిన విద్యార్థులతో శర్మ, కృష్ణమూర్తి

నర్సంపేట రూరల్ : విద్యార్థులు చదువులో రాణిస్తేనే బంగారు భవిష్యత్‌కు బాటలు పడతాయని రిటైర్డ్ ప్రొఫెసర్ డీవీబీఎస్.శర్మ, డీసీఈబీ సెక్రెటరీ కృష్ణమూర్తి తెలిపారు. తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో పట్టణంలోని జెడ్పీ బాయ్స్ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన జిల్లాస్థాయి గణిత టాలెంట్ టెస్టుకు జిల్లాలోని 14 మండలాలకు చెందిన 109 మంది విద్యార్థులు హాజరు కాగా పరీక్షను శర్మ, కృష్ణమూర్తి ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులకు వారు బహుమతులు అందజేశారు. టీఎస్ఎంఎస్ గురుకుల పాఠశాలకు చెందిన వివేక్ మొదటి, అఖిల ద్వితీయ, నెక్కొండ టీఎస్ఆర్ఎస్ గురుకుల పాఠశాల విద్యార్థి అక్షయ తృతీయ బహుమతి అందుకున్నారు. అలాగే జిల్లా పరిషత్ సెంకడరీ పాఠశాలలకు చెందిన ఇంగ్లీష్ మీడియం విభాగంలో వరంగల్ జిల్లా కృష్ణనగర్ కాలనీ జీహెచ్ఎస్ విద్యార్థి సిద్ధార్థ మొదటి, సుందరయ్యనగర్ జెడ్పీ హైస్కూల్ విద్యార్థి రహమాన్ ద్వితీయ, నెక్కొండ మండలంలోని సూరిపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థి యశ్వంత్ తృతీయ బహుమతి అందుకున్నారు. అలాగే తెలుగు మీడియంలో రాయపర్తి జెడ్పీ హైస్కూల్ స్పందన మొదటి, సంగెం జెడ్పీ హైస్కూల్ విద్యార్థి వంశీ ద్వితీయ, ఖానాపురం మండలం మనుబోతుల గడ్డ జెడ్పీ హైస్కూల్ విద్యార్థి ఆర్.శ్రావణి తృతీయ బహుమతులు గెల్చుకోగా వారికి శర్మ, కృష్ణమూర్తి అందజేసి మాట్లాడారు. జిల్లాస్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులు జనవరిలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



మహాముత్తారం: అవగాహన కల్పిస్తున్న సిబ్బంది



మహదేవపూర్‌లో..

మహాముత్తారం: మండలంలోని స్తంబంపల్లి(పీపీ), వజినేపల్లి గ్రామాల్లో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. వజినేపల్లిలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఫీల్డ్‌ఆఫీసర్ రోహన్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని 18 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాల వరకు కేవలం రూ.20తోనే రూ.20లక్షల బీమా ఉంటుందన్నాని అలాగే పీఎంజేజేబీవై రూ.436తో బీమా చేస్తే 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల వయస్సు వారు అర్హులని పేర్కొన్నారు. బీమా చేసిన వారు సహజ మరణం పొందితే రూ.20లక్షల ప్రీమియం వస్తుందని అన్నారు. అదే విధంగా జీరో అకౌంట్ కూడా ఓపెన్ చేసుకునే అవకాశం కల్పించామన్నారు. ఈ అవకాశాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంపత్, బాలకృష్ణ, వీఓఏ వెంకటయ్య, బ్యాంక్ మిత్ర రవికుమార్, శంకర్, మహిళలు, రైతులు, పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మహదేవపూర్: తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ లక్ష్మారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని గ్రీన్‌ఉడ్, గుడ్‌మార్నింగ్ ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులకు బ్యాంకు అందిస్తున్న సేవలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు చీర్ల శ్రీనివాస రెడ్డి, ఎం.ఎం.శశి, కళాజాతా బృందం సభ్యులు, మెజీషియాన్ చిరంజీవి పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

పరకాల: విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని 1వ వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్‌కుమార్ కోరారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడిని కోరారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కౌన్సిలర్

బాధిత కుటుంబానికి పరామర్శ

శాయంపేట : మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు వీరారెడ్డి అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శుక్రవారం పరామర్శించారు. వీరారెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రాంశెట్టి లతాలక్ష్మారెడ్డి, సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి ఉన్నారు.



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

కొంగల కోలాహలం



ఏటూరునాగారం: మండలంలోని పెద్ద వెంకటాపురం గ్రామ సమీపంలోని అటవీప్రాంతాల్లో ఉన్న పొలాల్లో కొంగలు ఆహారం వేటకు వచ్చి ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. చల్లటి నీరు, చక్కటి పంట పొలాల మధ్య ఈ కొంగలు సేద తీరుతూ ఆహారాన్ని తీంటూ చూపర్లను ఆకట్టుకున్నాయి.

ప్రారంభమైన వరినాట్లు

నాటు వేస్తున్న కూలీలు



వరినారు తీస్తున్న కూలీలు



ఏటూరునాగారం: ధాన్యం ఇంకా అక్కడక్కడ కోతలే అవుతున్నాయి. కానీ మండలంలో మాత్రం యాసంగి వరినాట్లు ప్రారంభమయ్యాయి. మండలంలోని పెద్ద వెంకటాపురం, చిన్న బోయినపల్లి సమీపంలో వరి నాట్లను శుక్రవారం నుంచి మొదలు పెట్టారు. మిగతా ప్రాంతాల్లో ఇంకా వర్షాకాలం పంటలలో సాగు చేసిన ధాన్యం కోతలు పూర్తి కాకముందే ఇక్కడ యాసంగి నాట్లు మొదలు కావడం గమనార్హం.